పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులను భువనగిరిలో అరెస్టు చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు టౌన్ : ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యను బలవంతంగా లాక్కెళ్తున్న పోలీసులు

భువనగిరి అర్బన్ : గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, బీఆర్ఎస్ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి ఘట్‌కేసర్ పీఎస్‌కు తరలించిన పోలీసులు

రాజాపేటలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు

ఆత్మకూరు(ఎం)లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) : బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అరుణ ముందస్తు అరెస్ట్

గుండాల : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి గుండాల పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ఎక్కడికక్కడ నిర్బంధం

- భువనగిరిలో బీఆర్ఎస్ మహాధర్నాకు వెళ్లకుండా నాయకుల అరెస్టులు
- పలుచోట్ల ఉద్రిక్తత.. కాంగ్రెస్ తీరుపై మండిపడిన బీఆర్ఎస్ శ్రేణులు

యాదగిరిగుట్ట, జనవరి 12 : బీఆర్ఎస్ పార్టీ నాయకులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించి నిర్బంధించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు హాజరుకాకుండా పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ఆవుల సాయి, పాండవుల భాస్కర్ గౌడ్, పెద్దకందుకూరు గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బాహుపేటకు చెందిన పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డిని ఇండ్లకు వెళ్లి మరీ అదుపులోకి తీసుకున్నారు.

- ఆలేరు టౌన్ : మండలంలోని రంగనాయక స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడానికి వెళ్లిన మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యను పోలీసులు గేటు దగ్గర కాపలా ఉండి మరీ అరెస్టు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపడానికి బయల్దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేయడం రేవంత్‌రెడ్డి పాలనకు పరాకాష్ట అని శంకరయ్య మండిపడ్డారు. ఆయన వెంట చిమ్మి శివమల్లు, సోషిల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, బాసాని ప్రశాంత్ ఉన్నారు.
- ఆలేరు టౌన్ : ఘట్కేసర్ పీఎస్‌లో అరెస్టు అయిన వారిలో ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్, మామిడాల భాను, బండ మహేందర్, విద్యార్థి విభాగం కెమిడి సిద్ధేశ్వర్, మొరిగాడి శ్రీనివాస్, దూడల శ్రీధర్, సముద్రాల కుమార్, ఆలేరులో అరెస్టు అయిన వారిలో నాయకులు గంగుల శ్రీనివాస్, పట్టణ పుట్ట మల్లేశం గౌడ్, మాజీ సర్పంచులు జంపాల దశరథ, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, కందుల శంకర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, కౌన్సిలర్ బేతి రాములు, జల్లి నర్సింహులు, కటకం బాలరాజు, కుతాటి అంజన్, ఈశ్వర్, గోరేమియా, అజయ్, ప్రశాంత్ ఉన్నారు.
- రాజాపేట : మండలంలో నాయకులు నాగిర్తి గోపిరెడ్డి, భాస్కర్‌గౌడ్, జస్వంత్, నరసింహులు, వీరేశంను అరెస్టు చేశారు.
- ఆత్మకూరు(ఎం) : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, జిల్లా నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, అరుణ పాల్గొన్నారు.
- గుండాల : మండలంలో అరెస్టు అయిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి, నాయకులు జటంగి నాగరాజు, కొమ్మగళ్ల దయాకర్, వంగూరి అనిల్, కారుపోతుల సాయికుమార్ ఉన్నారు.
- తుర్కపల్లి : మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పలుగుల నవీన్ కుమార్, బూక్యా రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, సురేశ్, మేకల బాలకృష్ణ, భాస్కర్‌నాయక్ అరెస్ట్ అయ్యారు.

బీఆర్ఎస్ నాయకుల అడ్డగింత

- భువనగిరి అర్బన్ : పట్టణంలోని వినాయక చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులను పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి బీబీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు పోలీసులకు తోపులాట జరగ్గా బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌కి గాయాలయ్యాయి. బీఆర్ఎస్ నాయకులను కారులో ఎక్కించకుండా డోర్‌కు వేలాడుతూ ఉండగానే రోడ్డుపై ఈడ్చుకుంటూ దౌర్జన్యంగా ప్రవర్తించిన పోలీసుల తీరును ప్రజా సంఘాలు తప్పు బడుతున్నాయి. నిరసనలో గాయపర్చిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గాయాలైన విజయ్‌ను దవాఖానకు తరలించారు. అనంతరం సందీప్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి విజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హిందుస్తాన్ సాంగ్ అధ్యక్షుడు గాదె నరేందర్‌రెడ్డి, నాయకులు కుతాడి సురేశ్, దండబోయిన బాలరాజు, గాజుల నవీన్, శ్రీశైలం, మనోహర్, నరేశ్, శేషు పాల్గొన్నారు.
- వలిగొండ : మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జానీ అఫ్రోజ్, సత్యనారాయణతో పాటు నకరేకల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను వలిగొండలో పోలీసులు ఆదివారం తెల్లవారు జామున అరెస్ట్ చేశారు.
- భూదాన్‌పోచంపల్లి : మండలంలో పార్టీ నియోజకవర్గ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చిలువేరు శేఖర్, నాయకులు గుండు ప్రవీణ్, సిద్దుల ప్రభాకర్, కొయ్యడ కిరణ్‌ను అరెస్ట్ చేశారు.
- చౌటుప్పల్ : పట్టణంలో బీఆర్ఎస్‌వై మున్సిపల్ అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహగౌడ్, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, మున్సిపాలిటీ అధ్యక్షుడు మలిగే బాలకృష్ణ, నాయకులు మధు, సోహెల్ అరెస్ట్ అయ్యారు.
- అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆనంతరం వారిని పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలెంల అరవింద్, గజ్జెల్లి రవి, దాసరి బాలరాజు, బాలెంల అయోధ్య, గూడెపు పరమేశ్, బాలెంల రామకృష్ణ, వరిగడ్డి లోకేశ్, పయ్యావుల మత్స్యగిరి, ఎలిజాల సామేల్ పాల్గొన్నారు.
- మోత్కూరు : కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే దాడులు చేయడం, పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం అప్రజాస్వామికమని నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు జంగ శ్రీను, గజ్జి మల్లేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులుపాల్గొన్నారు.

మోత్కూరులో అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లిలో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ఆలేరు మండల, పట్టణ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసిన ఆలేరు పోలీసులు

వలిగొండలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

భువనగిరిలో అడుగడుగున తనిఖీలు

యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరిని అరెస్టు చేస్తున్న పోలీసులు

భూదాన్‌పోచంపల్లిలో..

చౌటుప్పల్ : అరెస్టయిన బీఆర్ఎస్ శ్రేణులు


అడ్డగూడూరు : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి

భువనగిరి అర్బన్ : స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆలేరు టౌన్, జనవరి 12 : స్వామి వివేకానంద రచనలు, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమని విద్యావేత్త, ఎస్ఆర్‌కేవీ పాఠశాల ప్రధాన ఆచార్యుడు బండిరాజుల శంకర్, ఎన్‌సీసీ అధికారి వెంకటేశ్, పీడీ పూల నాగయ్య అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఎన్‌సీసీ విద్యార్థులు పాఠశాల నుంచి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కమలాకర్, పీడీ పూల నాగయ్య, చిరిగె శ్రీనివాస్, కటకం నాందేవ్, గంగేశ్, తరిగొప్పుల రమేశ్, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని రాయగిరి ప్రభుత్వ పాఠశాలలో వివేకానంద జయంతి, సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం సేవాభారతి ఆధ్వర్యంలో చెరుకు, దారం, పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సహ విభాగ్ ప్రచారక్ మెంత మధుసూదన్, సేవభారతి జిల్లా అధ్యక్షుడు గడ్డమీడి మల్లేశ్ గౌడ్, జిల్లా కార్యదర్శి జాగిలాపురం నాగరాజు ఉన్నారు.

భువనగిరి అర్బన్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ధనంజనేయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద యువజన సంఘం, అభినవ యూత్ అసోసియేషన్, ఆధ్వర్యంలో వేర్వేరుగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు చేరాల నరసింహ, గునిగంటి మల్లేశంగౌడ్, జోగు రవీందర్, రుద్ర పాండు రంగశాస్త్రి, విడం వెంకటేశం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానందకు నివాళులర్పించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు హాజరయ్యారు. అదే విధంగా పట్టణ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో జిట్ట కృష్ణ యాదవ్, చికూరి వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : వివేకనంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు.

ఆలేరు టౌన్ : వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యావేత్త శంకర్

శ్రీరాముడిగా.. వేంకటేశ్వరుడిగా

- యాదగిరిగుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు

శ్రీరాముడిగా తిరువీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

యాదగిరిగుట్ట, జనవరి 12 : లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో అధ్యయనోత్సవాలు మూడోరోజు ఆదివారం కునుల పండువగా కొనసాగాయి. స్వయంభూ నారసింహస్వామి నిత్యారాధనల అనంతరం ఆలయ మొదటి ప్రాకార మండపంలో తిరుప్పావై గోష్ఠి నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నవకలశాభిషేకం, నమ్మాళ్వారుకు అభిషేకం చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారిని శ్రీరాముడి అలంకారంలో తిరు మాఢ వీధుల్లో ఊరేగించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని వేంకటేశ్వరస్వామిగా అలంకరించి సేవను ప్రధానాలయ తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశికధర్మకర్త. బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్బల భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు నల్లన్‌థిఘశ్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఏఈఓ రఘు, పర్యవేక్షకులు ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా చిరంజీవి

నోముల చిరంజీవి

రామన్నపేట, జనవరి 12 : ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా నీర్నెముల గ్రామానికి చెందిన నోముల చిరంజీవిని నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నియమకానికి సహకరించిన నాయకులకు చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకు డబ్బు లిచ్చామన్నది అవాస్తవం

- కల్యాణకట్ట నాయీ బ్రాహ్మణుల సంఘం

యాదగిరిగుట్ట, జనవరి 12 : గుట్ట ఆలయంలోని కల్యాణకట్టలో పనిచేసే నాయీ బ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులను కలిసి విన్నవించుకున్నామే తప్ప.. ఎవరికీ డబ్బు ఇవ్వలేదని కల్యాణకట్ట నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు డబ్బులిచ్చామని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. సరైన వేతనం కల్పించాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రజాప్రతినిధులను కలుస్తూ విన్నపాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కల్యాణ కట్ట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ జానకి రామ్, నాయకులు రమేశ్, నాగరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, సుదర్శన్, వేంకటేశ్, అనిల్, సాయి, అరవింద్, సతీశ్, పరమేశ్, హరికుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుమలేశ్

రాజాపేట, జనవరి 12 : కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పి, గుండా రాజ్యంగా మార్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడం పిరికి పందల చర్య అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్రాంరెడ్డి, గుంటి కృష్ణ, నాయకులు గుంటి మధుసూదన్‌రెడ్డి, కాకల్ల ఉపేందర్, బెడిదే వీరేశం, నాగిర్తి గోపిరెడ్డి, బూర్గు ధర్మారెడ్డి, బిల్లకుదురు రాజు, ఎర్రగోకుల జశ్వంత్, గొల్లెన రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరసింహ

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరసింహ

సంస్థాన్ నారాయణపురం, జనవరి 12 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్రి నరసింహ విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గూండాగిరీ చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, తెలంగాణ భిక్షం, నాయకులు పాండురంగ నాయక్, కట్టెల భిక్షపతి, బోడ రాజు, చిలువేరు శంకర్, గిరిబాబు, చంద్రశేఖర్, రాసాల వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి : చంద్రస్వామి

ఆలేరు రూరల్ : మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామి

ఆలేరురూరల్, జనవరి 12 : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మండలంలోని శారాజీపేటలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ మాదిగ కళా మండలి, అనుబంధ సంఘాల ప్రచార సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు, లక్ష డప్పులతో హైదరాబాద్‌లో నిర్వహించే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు చినుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, స్వామి, దీలిప్, కృష్ణ, యాదగిరి తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే మహాప్రదర్శనకు లక్షలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బా రామకృష్ణమాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బసవయ్య, పెద్దల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, వైద్య సేవలు చేస్తున్న సిబ్బంది

నీలిమ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం

- మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత
- మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

మోటకొండూర్, జనవరి 12 : పేద ప్రజలకు వైద్య సదుపాయం కల్పిస్తున్న నీలిమ హాస్పిటల్స్ సేవలు అభినందనీయమని మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. మండల కేంద్రంలో నీలిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నీలిమ హాస్పిటల్స్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలను కేవలం జనగాం జిల్లాలో మాత్రమే నిర్వహించేవారని, తమ విన్నపంతో మన మండల కేంద్రానినికి వచ్చి సుమారు 1500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం శిబిరంలో పలువురికి 50శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను అందించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలకు కల్పించినందుకు నీలిమ హాస్పిటల్స్ సిబ్బందికి మాజీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు(ఎం) : కూరెళ్ల ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : ఉపాధ్యాయులతో 2005 బ్యాచ్ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం), జనవరి 12 : మండలంలోని కూరెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాషబోయిన ఉప్పలయ్య, తడిసిన మల్లారెడ్డి, అశోక్, వెంకటేశ్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట : మండలకేంద్రంలోని విజ్ఞానవర్ధిని హైస్కూల్‌లో 2005లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో విద్యార్థులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోటూరి వెంకట సురేశ్, బేతోజు సత్యనారాయణ, ఉయ్యాల భిక్షం, కృష్ణ, బూరుగు వెంకటేశం, ముబషీర్, రఫీక్, పూర్వ విద్యార్థులు రాపోలు వనజ, తడకమళ్ల హరిత, ముక్కాముల లివేందర్, బేతోజు శశిధర్, ముత్తినేని ఫణిందర్, బోయపల్లి ప్రేమ్‌కుమార్, గోకారం అశోక్ పాల్గొన్నారు.